క్లుప్తంగా

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 21, వంకాయ 23, బెండ 23, పచ్చిమిర్చి 35, కాకర 23, బీర 23, క్యాలీఫ్లవర్ 23, క్యాబేజీ 15, క్యారెట్ 35, దొండ 23, ఆలు 21, ఉల్లి 29, గోకర 23, దోస 23, సొర 23, పొట్ల 18, అరటి 11, చిక్కుడు 45, అర్వి 35, మునగ 23, చిలగడదుంప 45, బీట్‌రూట్ 21, కీర 13, ఫ్రెంచ్ బీన్స్ 35, కాప్సికమ్ 35. శనివారం 9 గంటల వరకు మాత్రమే ఈధరలు అమలులో ఉంటాయి.

వేంకటేశ్వరస్వామి గుడిలో బీజేపీ నేతల పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తేరాష్ గోవల్లజీ, బీజేపీ నేత మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట: శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం మూసారంబాగ్ డివిజన్‌లోని ఆలయాలల్లో భక్తులు అర్చనలు, వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అస్సాం రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యే తేరాష్ గోవల్లజీ, బీజేపీ నాయకులు బొక్క మధుసూదన్ రెడ్డి, గౌర దేవేందర్, కొంగర ప్రవీణ్, కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు.

ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సన్మానం



సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఏసీపీ సత్యనారాయణ

మలక్‌పేట: పోగొట్టుకున్న పర్సును సంబంధిత మహిళకు అందజేసి నిజాయతీ చాటుకున్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డిని సౌత్ ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు సన్మానించారు. గవర్నమెంట్ క్వార్టర్స్‌లోని మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సౌత్‌ఈస్ట్ ట్రాఫిక్ ఏసీపీ కందుల సత్యనారాయణ, మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌లు హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అన్నదానం

చంచల్‌గూడ: బీజేపీ ఫైర్‌బ్రాండ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదినం సందర్భంగా ఆదివారం కుర్మగూడ డివిజన్‌కు చెందిన నర్ని సాయికిరణ్ (చింటు) దాదాపు 500 మందికి అన్నదానం చేశారు. నగరంలోని ప్రభుత్వ ఆసుత్రులైన గాంధీ, నిలోఫర్ వద్ద అన్నదానం చేశారు.ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, ప్రజాబలం ఉన్న అర్వింద్ వచ్చే ఎన్నికల్లో మరింత మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మలక్‌పేట కాంగ్రెస్ టికెట్‌కు సంఘిరెడ్డి దరఖాస్తు



గాంధీభవన్‌లో దరఖాస్తు అందజేస్తున్న సంఘిరెడ్డి

మలక్‌పేట: మలక్‌పేట అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు యూత్ కాంగ్రెస్ నేత ప్రొద్దుటూరి సంఘిరెడ్డి తెలిపారు. పార్టీ సీనియర్ నేతలు బొల్లు కిషన్, బాలకృష్ణయాదవ్, నియోజకవర్గ నాయకులు బాబు శ్రీను, మహేష్, రాజశేఖర్‌రెడ్డి, చక్రధర్, గంట్ల కృష్ణ, కిషన్‌సింగ్‌లతో కలిసి గాంధీభవన్‌లో శుక్రవారం టీపీసీసీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీకి దరఖాస్తు అందజేశామన్నారు. ఈ సందర్భంగా సంఘిరెడ్డి మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనకు మలక్‌పేట నుంచి అవకాశం కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా పని చేస్తామన్నారు.

మాలల ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా ప్రవీణ్



నియామక పత్రం అందజేస్తున్న బాలకిషన్

ఎల్బీనగర్: తెలంగాణ మాలల ఐక్యవేదిక మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా వెల్లమల్ల ప్రవీణ్ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లాలోని ప్రతి మాల బస్తీకి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా, ప్రతి మాల బిడ్డ బాగా చదువుకొని విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదువుకొనేలా కృషి చేయాలని కోరారు. తెలంగాణ మాలల ఐక్యవేదిక నాయకులు నాలుకల నర్సింగ్‌రావు, జంగ్లీ కిషన్, చెంగల్ చంద్రమోహన్, సంతోష్, మోరు మురళి తదితరులు పాల్గొన్నారు.

సిరులు ఇవ్వమ్మా!

- ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు
- అమ్మవారి దర్శనం కోసం ఆలయాల వద్ద భక్తుల బారులు

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట, ఎల్బీనగర్ నియోజకవర్గాల పరిధిలో శ్రావణ శుక్రవారాన్ని ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇళ్లలో కుటుంబసభ్యులతో కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అష్టైశ్వర్యాలు సిద్ధించేలా వరాలు ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్నారు. పూజల అనంతరం ఇరుగు పొరుగు మహిళలకు వాయినాలు ఇచిపుచ్చుకున్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా మలక్‌పేట, ఎల్బీనగర్ నియోజకవర్గాల పరిధిలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సంతోషిమాత, శ్రీదుర్గాదేవి ఆలయాలు, మలక్‌పేటలోని శ్రీఆండాళ్, మాదన్నపేటలోని దుర్గాదేవి ఆలయాలు, సైదాబాద్‌లోని శ్రీజయదుర్గా, శ్రీవిజయదుర్గాదేవి అమ్మవారి ఆలయం, ఐఎస్‌సదన్ తదితర ప్రాంతాలలోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు.



ప్రత్యేక అలంకరణలో అష్టలక్ష్మి అమ్మవారు



అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

పుష్పాలంకరణలో దుర్గాదేవి

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ శ్రీసాయినగర్‌లో దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. సమీప కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్, అర్చకులు బాల మురళీశర్మ, కమిటీ సభ్యులు యాదగిరి, హనుమంతరావు, రవి, మురళీ, రామకృష్ణ, కృష్ణమూర్తి, రమేష్, కేశవులు పాల్గొన్నారు.



ఆర్‌కేపురం వాసవికాలనీని అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



అష్టలక్ష్మీ ఆలయంలో సైకిల్ బ్రాండ్ కంపెనీ వారు ఏర్పాటు చేసిన 6 అడుగుల అఖండ అగర్‌బత్తి



పుష్పాలంకరణలో ఉన్న దుర్గాదేవి

'డబుల్' ఇళ్ల కేటాయింపులో అన్యాయం: కొప్పుల

మన్సూరాబాద్: డబుల్ ఇళ్ల కేటాయింపులో మన్సూరాబాద్ గ్రామానికి చెందిన అర్హులైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ధ్వజమెత్తారు. డబుల్ ఇళ్ల కేటాయింపులో మన్సూరాబాద్‌వాసులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసేందుకు సమాయత్తమవుతుండగా ఎల్బీనగర్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఆయనను ముందస్తుగా హౌస్‌అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మన్సూరాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిలోని నాంచరమ్మ బస్తీలో నిర్మించిన డబుల్ ఇళ్లు చాలా రోజుల నుంచి ఖాళీగా ఉన్నాయని, మన్సూరాబాద్‌లోని అర్హులైన పేదలకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. డబుల్ ఇళ్ల శంకుస్థాపన సమయంలో అప్పటి హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి మన్సూరాబాద్ గ్రామస్తులకు 50 శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చారని, అయితే, ఇప్పుడు అధికార పార్టీ కార్యకర్తలకు, నాయకుల డ్రైవర్లకు, ఓల్డ్ సిటీకి చెందిన వారి కేటాయించి స్థానికులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఖాళీగా ఉన్న ఇళ్లు మన్సూరాబాద్ గ్రామస్తులకు ఇవ్వాలని కోరేందుకు సిద్ధమవుతుండగా తమను అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు మేల్కొని అర్హులైన స్థానిక పేదలకు డబుల్ ఇళ్లను కేటాయించాలని కోరారు.



కార్పొరేటర్ నర్సింహారెడ్డిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

కాంగ్రెస్ టికెట్‌కు జక్కిడి దరఖాస్తు

మన్సూరాబాద్: నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుంచీ ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీకి అడ్డాగా ఉందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఎల్బీనగర్ నుంచి భారీ ర్యాలీగా గాంధీభవన్‌కు తరలివెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎల్బీనగర్‌లోని అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ, గత 35 సంవత్సరాలుగా పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని, ఎల్బీనగర్ స్థానిక నేతగా తనకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరతున్నానని అన్నారు. కార్యక్రమంలో గజ్జి భాస్కర్‌యాదవ్, ఎర్రంబెల్లి సతీష్‌రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, వెంకటేశ్‌యాదవ్, క్లోం నర్సింహారెడ్డి, గంట శ్రావణ్, జక్కిడి శివచరణ్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మలక్‌పేట: అస్సాం రాష్ట్ర దులియజన్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే తేరాష్ గోవల్లజీ, మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి శుక్రవారం డివిజన్‌లో పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మలక్‌పేటలో బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, గౌర దేవేందర్, వై. సురేందర్, కొప్పుల దినేష్, నవీన్‌రెడ్డి, కొంగర ప్రవీణ్, జక్కా మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, మోహన్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తేరాష్ గోవల్లజీని సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి

సైదాబాద్: కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం 30 సంవత్సరాలుగా నిబద్ధత కలిగిన కార్యకర్తగా కృషి చేసిన దళిత నాయకుడినైన తనకు మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచేందుకు అవకాశం ఇవ్వాలని మలక్‌పేట బీ–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమిందాల మదన్‌బాబు కోరారు. ఈ మేరకు ఆయన పలువురు మలక్‌పేట నియోజకవర్గ నాయకులతో కలిసి శుక్రవారం గాంధీభవన్‌కు వెళ్లి తన దరఖాస్తును టీపీసీసీ కార్యదర్శి, పార్టీ అప్లికేషన్‌ల ఇన్‌చార్జ్ అల్లం భాస్కర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, ధనుంజయ్, వినోద్, అనూప్, మనోహర్, వెంకటస్వామి, మురళి పాల్గొన్నారు.

బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి



బీపీ మండల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహేందర్‌యాదవ్ తదితరులు

సైదాబాద్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీపీ మండల్ ఆశయ సాధనకు కృషి చేస్తామని అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం బీపీ మండల్ జయంతి ఉత్సవాలను యాదవ మహాసభ సైదాబాద్ కార్యాలయంలో నిర్వహించారు. మహాసభ జాతీయ కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్‌తో కలిసి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగాధర్ యాదవ్, విజయ్ యాదవ్, రాజేందర్ యాదవ్, నవిత యాదవ్, కీర్తన యాదవ్, యువన్ యాదవ్, సందేశ్ యాదవ్ పాల్గొన్నారు.

చేవెళ్ల సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

దిల్‌సుఖ్‌నగర్: ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన చేవెళ్లలో శనివారం జరిగే దళిత గిరిజన మహాసభకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి అని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు, శుక్రవారం ఆర్‌కే పురం డివిజన్‌లో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో చేవెళ్ల సభపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి మహేశ్వరం నియోజకవర్గ పర్యవేక్షకుడు, సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు అది శ్రీనివాస్‌తో కలిసి భాస్కర్ రెడ్డి మాట్లాడారు. రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్, రమేష్ నేత,గట్ల రవీంద్ర, అక్బర్ ,పగడల శ్రీశైలం, కల్యాణ్ యాదవ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

సైదాబాద్: తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడికి మలక్‌పేట నియోజకవర్గం నుంచి హరిగౌడ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎనిమిదేళ్ల క్రితం డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు ఇళ్లు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత గిరిజన బీసీ బంధు పథకాలను పాతబస్తీలో బీఆర్‌ఎస్, ఎంఐఎం నాయకులు చెప్పిన కార్యకర్తలకు తప్పితే నిజమైన లబ్ధిదారులకు మంజూరు చేయడం లేదన్నారు. ముట్టడికి తరలిన వారిలో నాయకులు నవీన్‌కుమార్, బ్రహ్మానందం, కుమార్, విష్ణు, అనిల్, భాను, ప్రతీక్ ఉన్నారు.

గ్రీన్ పార్క్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

లింగోజిగూడ: లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా జగన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా రవీందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. గత నెల 30న జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికను రద్దు చేశారు. కాలనీవాసులు మరోసారి సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తమ కమిటీని రద్దు చేయడంతో పాటు కొత్త కమిటీకి మద్దతు ఇస్తున్నట్లు పాత కమిటీ వారు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'వికల్ప్'తో ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి



ట్రాన్స్‌జెండర్స్‌తో సమావేశమైన సీఐ కిరణ్‌కుమార్, ఎస్‌ఐలు

మీర్‌పేట: విద్యార్హత, నచ్చిన రంగాల్లో ఆసక్తిని బట్టి ట్రాన్స్‌జెండర్లకు వికల్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మీర్‌పేట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మీర్‌పేటలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌జెండర్ కౌన్సిలింగ్ సదస్సుకు సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్లు విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకుని సమాజంలో ఆత్మగౌరవంతో బ్రతకాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ట్రాన్స్‌జెండర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. సదస్సులో ఎస్‌ఐలు గోవిందుస్వామి, కె.సుధాకర్, వికల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అలీ, పలువురు ట్రాన్స్‌జెండర్లు పాల్గొన్నారు.

ఒక్కసారి బీజేపీకి అవకాశమివ్వండి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సామ రంగారెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేస్తున్న దృశ్యం

మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు అధికారంలోకి రానిపార్టీ బీజేపీ అని, ఒక్కసారి అవకాశమిచ్చి చూడండి.. పేదల బతుకులు మారతాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గంజాయి, డ్రగ్స్, బెల్టుషాపుల రహిత ఎల్బీనగర్ కోసం ఎల్బీనగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి చేపట్టిన 48 గంటల నిరసన దీక్ష ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సామ రంగారెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ, ఎల్బీనగర్ పోలీసుల చేతిలో మహిళ దాడికి గురైన ఘటన మరువక ముందే దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరగడం చాలా బాధాకరమన్నారు. అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించి, బాధిత బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలిని పరామర్శించాల్సిన స్థానిక ఎమ్మెల్యే ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సంబురాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన 105 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఎవరికి బీ ఫాం వస్తుందో తెలియని ఆయోమయ పరిస్థితి సదరు ఎమ్మెల్యేల్లో ఉందన్నారు. ఓటు వేసేటప్పుడు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ప్రజల కోసం, ప్రజల పక్షాన పోరాటం చేసే బీజేపీ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల బాషా, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, క్లోం నవజీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, కృష్ణవేణి, ఎలే పురేందర్, నాంపల్లి రామేశ్వర్, గంగదాసు కృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, చిల్కూరి మాధవి, కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బస్‌పాస్‌లకు వైకేఆర్ డెవలపర్స్ చేయూత



విద్యార్థులకు బస్‌పాస్‌లు అందిస్తున్న దృశ్యం

హయత్‌నగర్: హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల బస్‌పాస్‌లకు చెల్లించాల్సిన రుసుం వైకేఆర్ డెవలపర్స్ అధినేత మధన్ రెడ్డి చెల్లించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హయత్‌నగర్1 డిపో మేనేజర్ విద్యార్థులకు బస్‌పాస్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులకు చేయూత నందించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు 500 మంది, ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు అందించారన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ మేళా



మేళాలో కొనుగోలుదారుల సందడి

వనస్థలిపురం: వనస్థలిపురం హుడా ఓపెన్ ఆడిటోరియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా వనస్థలిపురం, పరిసర కాలనీల ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. మేళాలో కొలువైన దుస్తులు, ఇతర ఉత్పత్తుల కొనుగోలుకు కాలనీల ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్, లినెన్, కలంకారీ, బెంగాల్ కాటన్, బనారస్, లక్నో చికాన్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజ్‌లు, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, బ్యాగులు, గాజులు, హైదరాబాద్ ముత్యాలు, చెప్పులు తదితర ఉత్పత్తులు తగ్గింపు ధరలకు లభిస్తాయని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. మరో 3 రోజులు మాత్రమే మేళా కొనసాగుతుందన్నారు.

అనాథ విద్యార్థిని ఆదుకోండి

- డాక్టర్ కోర్సు చదివేందుకు ఆర్థిక సాయం చేయండి
- అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు రాజేష్ విజ్ఞప్తి



రమావత్ హనుము

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలో అనాథ విద్యార్థి గృహం విద్యార్థి డాక్టర్ కోర్సు చదివేందుకు ఆర్థిక చేయూత కోసం ఎదురు చూస్తున్నాడు. గృహం అధ్యక్షుడు మార్గం రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా, పెద్దవూర మండలం, బాసోని బావి తండాకు చెందిన రమావత్ హనుముకు చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. పేదరికం వల్ల తల్లి చదివించే స్థితిలో లేకపోవడంతో ఎల్బీనగర్‌ను అనాథ విద్యార్థి గృహంలో చేరాడు. గృహంలో ఉంటూ పదో తరగతిలో 97 శాతం మార్కులు, ఇంటర్మీడియేట్‌లో 97 శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. అనంతరం నీట్ ఎంట్రెన్స్ పరీక్షలో 484 మార్కులతో ఆలిండియా ఎస్టీ కేటగిరీలో 1170 ర్యాంకు సాధించాడు. సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది.ఈ కోర్సు చదివేందుకు మొదటి సంవత్సరానికి రూ.57 వేలు, ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసేందుకు హాస్టల్, భోజన, పుస్తకాలు, ఇతర ఖర్చులకు రూ. 2.15 లక్షలు అవసరమవుతాయి. సీటు రిజర్వ్ చేసుకోవడానికి ఈ నెల 26 తేదీలోపు సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రూ. 39 వేలు చెల్లించాల్సి ఉంది. అంత డబ్బు కట్టలేక రమావత్ హనుమ దాతల సాయం కోరుతున్నాడు. సర్వస్వతీ పుత్రుడైన హనుము ఉన్నత చదువులు కొనసాగించడానికి దాతలు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయాలని మార్గం రజేష్ కోరారు. ఇతర వివరాలకు 9985720394లో సంప్రదించాలన్నారు.

ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలి

చైతన్యపురి: చేవెళ్లలో ఈనెల 26న జరిగే కాంగ్రెస్ పార్టీ ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం చైతన్యపురిలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ప్రజాగర్జన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ, ఈ ప్రజాగర్జనలో దళిత, గిరిజన డిక్లరేషన్ ప్రకటిస్తారని, నియోజవర్గం నుంచి దళిత, గిరిజనులు అధిక సంఖ్యలో సభకు తరలివచ్చేలా చూడాలన్నారు.సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసరెడ్డి, బద్దుల వెంకటేశ్ యాదవ్, నియోజకవర్గంలోని డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

వంగ ఇంటిని ముట్టడించిన బీఆర్‌ఎస్ నాయకులు

- ఎమ్మెల్యేను కార్పొరేటర్ దూషించారని ఆగ్రహం
- బీఆర్‌ఎస్ కార్యకర్తలను అడ్డుకున్న బీజేపీ శ్రేణులు
- కార్పొరేటర్ ఇంటి వద్ద ఉద్రిక్తత
- ఇరువర్గాలను సముదాయించిన పోలీసులు



మధుసూదన్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు



కర్మన్‌ఘాట్ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దహనం చేస్తున్న మధుసూదరెడ్డి, బీజేపీ నేతలు

చంపాపేట: ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణకు పాల్పడినందుకు నిరసనగా కర్మన్‌ఘాట్ పాత బస్తీలోని చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి ఇంటిని డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు, నాయకులు శుక్రవారం ముట్టడించారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. వివరాలు... ఇటీవల ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తాను కౌన్సిల్ సమావేశంలో ఉన్న రోజునే ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారంటూ మధుసూదన్‌రెడ్డి మరుసటి రోజు అవే పనులకు శంకుస్థాపన చేసేందుకు కాలనీకి వెళ్లారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి ప్రొటోకాల్ పాటించలేదంటూ పరుష పదజాలంతో వ్యక్తిగత దూషణకు పాల్పడ్డారు. దీంతో ఆగ్రహం చెందిన డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు మధుసూదన్‌రెడ్డి ఇంటిని ముట్టడించారు. విషయం తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు వంగ ఇంటికి చేరి ఆందోళనకారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాటలు, భౌతికదాడులు జరగటంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వచ్చి ఇరువర్గాల వారిని సముదాయించడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

భయపడేది లేదు: వంగ

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కనుసైగల్లో పోలీసుల అండదండలతో బీఆర్‌ఎస్ పార్టీ పేమెంట్ బ్యాచ్, మహిళా కార్యకర్తలు బీజేపీ కార్యకర్తలపై దాడులు చేసి, ఇంటిని ముట్టడించినా భయపడేది లేదని కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు తన ఇంటి ముట్టడికి నిరసనగా ఆయన ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి కర్మన్‌ఘాట్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీని నిర్వహించి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వంగ మాట్లాడుతూ...ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రొటోకాల్‌ను పాటించకపోవటంతో క్షణికావేశంలో వ్యక్తిగతంగా దూషించానని, ఈ విషయంలో మహిళలు బాధపడితే తనను క్షమించాలని వేడుకున్నారు. అయితే, తన ఇంటి ముట్టడికి వచ్చిన పేమెంట్ బ్యాచ్ సభ్యసమాజం సిగ్గు పడేలా దుర్భాషలాడిందని, త్వరలో తగిన శాస్తి చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నర్సింహగుప్తా, నవజీవన్‌రెడ్డి, శ్రీవాణి, బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వంగపై పోలీసులకు ఫిర్యాదు

చైతన్యపురి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని దుర్భాషలాడిన చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చైతన్యపురి బీఆర్‌ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, తోట మహేష్‌యాదవ్, నర్సిరెడ్డి, కృష్ణ, శ్రీహరి, జాన్ కిరణ్, ప్రవీణ్‌చారి, జలందర్, పులి కిరణ్, నరేష్, సాయి, నవీన్, కళ్యాణ్, శివ, రాజు ఉన్నారు.ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని